

# వాల్ పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్ అక్టోబర్ 17(వాయిస్ టుడే)నవంబర్ 4వ తేదీన కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ప్రజా సంఘాలు, కుల సంఘాలు, అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో జరగబోయే తెలంగాణ ప్రజా గర్జన బహిరంగ సభ వాల్ పోస్టర్ ను రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ మంగళవారం ఆవిష్కరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఈ యొక్క బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీఎస్ ఆనంద్, బషీర్ పటేల్, రమేష్ గౌడ్, సముద్రాల అజయ్, చిందం మల్లయ్య, లింగంపల్లి వెంకటేష్, సిరిసిల్ల నర్సయ్య, కలర్ సత్తన్న, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకోండి..

### -కరీంనగర్ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ మహేశ్వర్



కరీంనగర్ అక్టోబర్ 17(వైస్ టుడే)ఇప్పటి వరకు ఓటరుగా నమోదు చేసుకొని అర్హులైన యువత, విద్యార్థులు ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకొని విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కరీంనగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ మహేశ్వర్ తెలిపారు. మంగళవారం ప్రతిమ ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇప్పటి వరకు ఓటరుగా నమోదు చేసుకోని విద్యార్థులు ఓటర్ నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 30 నవంబర్, 2023 అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ రోజు అయినందున అందరూ ఓటు వేయాలని అభ్యర్థించారు. స్వీప్ నోడల్ అధికారి పీడీ మెప్మా బి.రవీందర్ సి విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ గురించి వివరించారు. ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడైనా ఎన్నికల ఉల్లంఘనలు జరిగితే వెంటనే సంబంధిత యాప్ ల ద్వారా తెలియజేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డీన్ వివేకానంద, తహసీల్దార్ అనిల్, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కే మా మద్దతు..

### అధికార బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన పోతారం సర్పంచ్, వార్డు సభ్యులు..

### డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక.




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో: నిర్మల్ జిల్లా కేంద్రం లో తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు మామడ మండలంలోని పోతారం గ్రామస్తులు తీర్మానం చేశారు. నిర్మల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా మంగళవారం అధికార బీఆర్ఎస్ పార్టీకి గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు, మాజీ వార్డు సభ్యులు 500 మంది గ్రామస్తులు మూకుమ్మడిగా గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పారు. డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం కోసం యువకులు బలిదానాలు చేసుకోవద్దని చలించిన సోనియా గాంధీ రాష్ట్రానికి ఇస్తే సీఎం కేసీఆర్ కుటుంబం చేతిలో బంది అయ్యిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బందీ అయిన తెలంగాణకు విముక్తి కలిగించి సోనియా గాంధీకి బహుమతి ఇద్దామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాలను మోసం చేసి తొమ్మిదేళ్లు రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆరోపించారు. తెలంగాణకు కాపలా కుక్కల ఉంటానని మాట్లాడిన కేసీఆర్ దళితులను మోసం చేసి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్నారని విమర్శించారు. వందలాది మంది తెలంగాణ కోసం బలిదానం అయ్యారని, అయితే బాగుపడింది మాత్రం కేసీఆర్ కుటుంబ మేనన్నారు. నిర్మల్ ప్రజల ఓట్లతో గెలిచిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మామడ మండలంలో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇచ్చారో చెప్పాలని సవాల్ విసిరారు. కేవలం ప్రభుత్వ భూముల కబ్జాలు, చెరువుల ఆక్రమణలతో దోచుకున్నారని విమర్శించారు. కబ్జాల మంత్రి, సండే ఎమ్మెల్యేతో ప్రజలకు ఒరిగింది ఏమీలేదని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇద్దరికీ తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఈ ఎన్నికల్లో బరిలో ఉంటున్నారని ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. నిర్మల్ నియోజకవర్గంలో రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ అనూహ్య రీతిలో ఉంచుకుంటుంది. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై విసుగు చెందిన నాయకులు పెద్ద ఎత్తున హస్తం గూటికి చేరుతున్నారు. మంగళవారం సారంగాపూర్ నిర్మల్ రూరల్ మండలం కు చెందిన వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో ఉద్యమించానని ఈసారి ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని కోరారు.



## సబ్ స్టేషన్ ఆపరేటర్లకు సాంకేతిక శిక్షణ

కరీంనగర్ అక్టోబర్ 17(వాయిస్ టుడే)టీఎస్ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ లోని మీటింగ్ హాల్లో 206 సబ్ స్టేషన్ ఆపరేటర్లకు సాంకేతికమైన శిక్షణ తరగతులను స్క్రీన్ పై విద్యుత్ పరికరాలను చూపిస్తూ శిక్షణను ఇచ్చారు. కార్యక్రమాన్ని ఎస్ఈ వి.గంగాధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శిక్షణ ప్రతి సబ్ స్టేషన్ ఆపరేటర్ కు తప్పనిసరి అని అన్నారు. శిక్షణా తరగతులలో భాగంగా సబ్ స్టేషన్ ఆపరేటర్లకు బ్యాటరీలు, పవర్ ట్రాన్స్ఫార్మర్లు, సర్క్యూట్ బ్రేకర్లు, కెపాసిటర్ బ్యాంకుల యొక్క నిర్వహణ, విద్యుత్ ను ఆదా చేయాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా వారికి అవగాహన కలిగించడం జరిగిందని వివరించారు. ఈ శిక్షణా తరగతులను డీఈ ఎంఆర్టీ విభాగం వారు నిర్వహిస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈలు విజయేందర్ రెడ్డి, జే.రాజం, కాళిదాసు, తిరుపతి, లక్ష్మారెడ్డి, ఏడీఈలు జి.శ్రీనివాసు, కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, పంజాలు శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ రిపబ్లిక్ డే పరేడ్‌కు ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల వాలంటీర్ ఎంపిక




కరీంనగర్ అక్టోబర్ 17(వాయిస్ టుడే)ఢిల్లీలో నిర్వహించే గణతంత్ర వేడుకల పరేడ్ లో పాల్గొనేందుకు నవంబర్ 1 నుంచి 10 వరకు విజయవాడలోని కేఎల్ యూనివర్సిటీ మంగళగిరిలో జరిగే ప్రీ రిపబ్లిక్ పరేడ్ శిక్షణ శిబిరానికి ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ పంజాల మేఘన ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థినికి పుష్పగుచ్ఛం అందజేసి, కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..ఎన్ఎస్ఎస్ వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో తోడ్పడుతుందని, మంచి క్రమశిక్షణ అలవడుతుందని, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఎన్ఎస్ఎస్ ద్వారా మంచి సేవా దృక్పథం అలవడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోలి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ బి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎన్.ఐలయ్య. ఎన్.రజిత, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పలు గ్రామాలలో విస్తృతంగా పర్యటిస్తూ 6 గ్యారంటీ కార్డు హామీ పథకాలను పంపిణీ చేసిన శ్రీ జాదవ్ రామ్ కిషన్ నాయక్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో: ఖానాపూర్ నియోజకవర్గం గంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ కార్డు విస్తృతంగా పర్యటిస్తూ పలు గ్రామాలలో గడపగడపకు వెళ్లి ప్రజల యొక్క బాధలను పరిస్థితులను అడిగి తెలుసుకొని కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. పరిశ్రమ క రిటైర్ మేనేజర్ జాదవ్ జాదవ్ రామ్ కిషన్ నాయక్ తమ పార్టీ కార్యకర్తలతో కలిసి ఉట్నూర్ మండలంలోని కొప్పర్ ఘాట్, సాలెవాడా కే, గంగు గూడ, పులిమడుగు, కుమ్మరి తండా, ఏందా ఎక్స్ రోడ్, శంపూర్ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రజల సమస్యలు ముఖ్యంగా ఆసరా పింఛన్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందలేదని మరియు సాలెవాడా కే నుండి కొప్పర్ ఘాట్ వరకు బీటీ రోడ్డు లేదని గ్రామస్తులు వివరించారు పర్యటించిన గ్రామ ప్రజలకు నేనున్నానని భరోసా. ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఈ అన్ని సమస్యలు తీరుస్తామని ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరుకొండ విజయసాగర్ నాగపూర్ ఉపసర్పంచ్, ఆడే దత్తారం మాజీ సర్పంచ్ పులిమడుగు, దామెర కనకారావు, మడావి లక్ష్మీకాంత్ ఆదిలాబాద్ కాంగ్రెస్ నాయకులు, ఆడే ప్రకాష్, అలవత్ మంగల్చంద్, జై సింగ్ మరియు షాంపూర్ గ్రామస్తులు దాసరి క్రాంతి కుమార్, శ్రీనివాస్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి, రాష్ట్ర నాయకులపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి!

### – బిఎల్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, బిఎల్ ఎఫ్, కామారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి, సిరిగాద సిద్దిరాములు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17 (వాయిస్ టుడే): బిఎల్ పి రాష్ట్ర నాయకులు ఆంజనేయులు, సాయి కృష్ణలపై అక్రమంగా నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని బిఎల్పి రాష్ట్ర ఉపాధ్యక్షులు, బిఎల్ఎఫ్ కామారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి సిరిగాద సిద్ధిరాములు డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో గత సంవత్సరం నుండి అర్హులైన పేదలకు రెండు పడకల గదులను కేటాయించాలని కోరుతూ బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి, బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ బి ఎల్ టి యు జిల్లా కమిటీల ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహించిన

బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి రాష్ట్ర కమిటి సభ్యులు ముద్రకోల ఆంజనేయులు, వడ్ల సాయికృష్ణలపై కామారెడ్డి జిల్లా దేవునిపల్లి పోలీసులు అక్రమ కేసులు నమోదు చేయడాన్ని బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి రాష్ట్ర ఉపాధ్యక్షులు, బిఎల్ ఎఫ్, కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, సిరిగాద సిద్ధిరాములు, తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ డబుల్ బెడ్ రూం ఇవ్వాలని పోరాడిన బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి నాయకులను అరెస్టు చేసినందుకు ప్రజలు కోపాదిక్తులు అయ్యారని అన్నారు.కామారెడ్డి రామేశ్వర్ పల్లి శివార్ లో రెండు పడకల గదుల్లో జరిగిన అవినీతి




అక్రమలపై, తగు విచారణ జరిపి అర్హులైన వారికి రెండు పడకల గదులను కేటాయించాలని పోరాడిన నాయకులు యం,అంజనేయులు, వడ్ల,సాయికృష్ణ లపై ఆదికార పార్టీ, నాయకులు, కామారెడ్డి మండల ఆర్ ఐ పూల్ సింగ్ పై ఒత్తిడి చేసి తప్పుడు కేసులు నమోదు చేసిన కామారెడ్డి పోలీసుల వైఖరిని ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలను మభ్యపెట్టి మళ్ళీ ఓట్లు దండుకోవడానికి వస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో, బిఎల్ పి, కామారెడ్డి జిల్లా నాయకులు, గురుమూర్తి, గంగా మణి, మాల కిష్టమ్మ,, తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ సమావేశాలు, ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి

### వరంగల్ (తూర్పు) నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి/ బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా..!

### బల్దియా ప్రధాన కార్యాలయంలో వివిధ అనుమతుల ఎన్నికల సెల్‌ల ఏర్పాటు...

### క్షేత్ర స్థాయి లో పర్యవేక్షించిన అదనపు కమిషనర్...

గ్రేటర్ వరంగల్, అక్టోబర్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజకీయ సమావేశాలు, ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి అని వరంగల్ (తూర్పు) నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి/ బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపధ్యం లో 106-వరంగల్ (తూర్పు) అసెంబ్లీ నియోజకవర్గం నకు సంబంధించి బల్దియా ప్రధాన కార్యాలయం లో వివిధ అనుమతులకు చెందిన ప్రత్యేక సెల్ లు ఏర్పాటు చేయడం జరిగిందని,అనుమతులు కోరే వివిధ రాజకీయ పార్టీలు 48 గం.ల ముందు గా అనుమతులు పొందాల్సి ఉంటుందని, అనుమతులు పొందడానికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, రాజకీయ పార్టీల అనుమానాల నివృత్తి కోసం హెల్ప్ డెస్క్, ఎన్నికల ప్రత్యేక కంట్రోల్ రూం,ఎన్నికల ప్రత్యేక సెల్,రిటర్నింగ్ అధికారి గదిని ఏర్పాటుతో పాటు ఏకగవాక్ష విధానం (సింగిల్ విండో)లో అనుమతులు పొందడానికి సువిధ సెల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఇట్టి అవకాశాన్ని రాజకీయ పార్టీలు సద్వినియోగం చేసుకోవాలని రిటర్నింగ్ అధికారి కోరారు.

### ఏర్పాట్లను పర్యవేక్షించిన అదనపు కమిషనర్...

బల్దియా ప్రధాన కార్యాలయంలో ఎన్నికల నిర్వహణకుగాను ఏర్పాటు చేసిన వివిధ ఎన్నికల సెల్ లను మంగళవారం అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్ క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు తగు సూచనలు చేస్తూ సమర్థవంతంగా రాజకీయ పక్షాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పర్యవేక్షకులు ఆనంద్, ఎన్నికల డి.టి. మధుసుధన్, ఏ.ఎస్.ఓ. వెంకన్న, సీనియర్ అసిస్టెంట్ మధు చంద్ర తదితరులు పాల్గొన్నారు.


## రూ.లక్షకు పైగా బ్యాంక్ లావాదేవీల వివరాలు సమర్పించాలి

### ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య కలెక్టర్



వరంగల్ క్రైం బ్యూరో, అక్టోబర్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి) ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో రూ లక్షకు పైగా బ్యాంక్ లావాదేవీల వివరాలు సమర్పించాలని ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య బ్యాంక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిపి రవీందర్ తో కలిసి కలెక్టర్ ప్రావీణ్య జిల్లాలోని బ్యాంకర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున బ్యాంకర్లు నియామవళిని ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ఎవరైనా బ్యాంక్ ఖాతాలో ప్రతి రోజు లక్ష రూపాయల నగదు డిపాజిట్ చేసిన, విత్ డ్రా చేసినా, అదే విధంగా నెలలో 10 లక్షలు పైబడి నగదు డ్రా చేసిన గానీ లేదా ట్రాన్స్ఫర్ చేసిన అనుమానాస్పద బ్యాంకు లావాదేవీల వివరాలను ప్రతి రోజు ఆయా బ్యాంక్ అధికారులు ఎన్నికల అధికారులకు అందించాలని కోరారు. ఆన్ లైన్ లో జరిగే లావాదేవీలపై గట్టి నిఘా పెట్టాలని అన్నారు. అలాగే ఓటర్లను ప్రలోబాలకు గురి చేయుటకు గాను ఒకే అక్కౌంట్ తో వివిధ అక్కౌంట్లకు యు.పి.ఐ. ద్వారా గూగుల్ పే, ఫోన్ పే ఇతర యాప్ ల ద్వారా డబ్బులు జమ చేసినచో వాటి వివరాలను కూడా పంపించాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థి కరెంట్ అకౌంట్ ఓపెన్ చేసినట్లయితే, జాప్యం చేయకుండా వెంటనే చెక్ బుక్ జారీ చేయాలని సూచించారు. అనుమానాస్పద లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు వ్యవహరించాలని , ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్ప లత, జిల్లా కోఆపరేటివ్ అధికారి సంజీవ్ రెడ్డి, లీడ్ బాంక్ మేనేజర్ రాజు, ఎస్బిఐ, సిబిఐ, ఐసిఐసిఐ, హెచ్డిఎఫ్సి, లీడ్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా, ఇండియన్ తదితర బ్యాంకుల చీఫ్ మేనేజర్లు, ఏజీఎం లు, బ్రాంచ్ మేనేజర్లు పాల్గొన్నారు.

## విజయ రమణారావు గెలుపే లక్ష్యంగా ఇంటింటా ప్రచారం



పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ అక్టోబర్17(వాయిస్ టుడే): సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణం పూసాల లో ని పదమూడు వ వార్డులలో సిద్ధ తిరుపతి ఆధ్వర్యంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిద్ధ తిరుపతి, మున్సిపల్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, కార్యకర్తలు,అందరూ కలిసి ఇంటింటికి ప్రచారం చేస్తూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు వివరించడం జరిగింది, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళా సోదరీమణులకు ప్రతి నెలా రెండు వేల ఐదు వందలు అందిస్తాం ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం,రైతు భరోసా పథకం అమలులో తో రైతులు, కౌలు రైతులకు ప్రతి ఏటా వేల పదిహేను వేల రూపాయల వ్యవసాయ కూలీలకు పన్నెండు వరి పంటలు వందలు ఐదు బోనస్ అందించి ప్రతీ రైతుకు ఏకకాలంలో రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని తెలిపారు.

## పేషెంట్లకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 17:చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు నాణ్యమైన, పారదర్శకమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, ఔట్ పేషెంట్ వార్డు, ల్యాబ్, మెటర్నిటీ వార్డు, రేడియాలజీ గది, ఫార్మసీ, మాతృసేవా కార్యక్రమం అమలు తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఔట్ పేషెంట్ వార్డులోని విభాగాల వారీగా అన్ని గదులలో ఏమైనా పరికరాలు తక్కువగా ఉన్నాయా, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని సంబంధిత వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.